క్లుప్తంగా

మాజీ ఎంపీను కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు



సీతారామపురం: మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డిని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో సీతారామపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులపైన చర్చించారు. ఎంపీని కలిసిన వారిలో పార్టీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్‌ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుపాలు, ఉపసర్పంచ్ కర్రా ప్రకాశం, రాజా, తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



చేజర్ల(సోమశిల): అనంతసాగరం మండలం చిలకలమర్రి పాఠశాలలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(యానాదుల) ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద బుధవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఆత్మకూరుకు చెందిన శ్రీవెంకటేశ్వర ప్రజావైద్యశాల, నెల్లూరుకు చెందిన లోటస్ ఆస్పత్రి వైద్యులు 257 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వైద్యులు పూజిత, కోటేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓగా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ



వరికుంటపాడు: మండల నూతన ఎంపీడీఓ (ఎఫ్ఏసీ)గా చేవూరి శ్రీదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న విజయభాస్కరరావు మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయ ఏఓగా యథాస్థానానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బోగోలు మండల ఈఓపీఆర్డీగా పనిచేస్తున్న శ్రీదేవిని ఎంపీడీఓగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలిపారు. మండల పరిషత్, సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి మంచి పేరు తేవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో పెంచలస్వామి విగ్రహ ప్రతిష్ట



ఆత్మకూరురూరల్: దేపూరులోని హనుమాన్ భక్త పెంచలస్వామి ఆలయంలో పెంచలస్వామి విగ్రహ ప్రతిష్టను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాయుడు పెంచల నాయుడు, నాయుడు భాస్కర్‌నాయుడు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట చేపట్టి విశేష పూజలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ చిల్లూరు ఆదిశేషయ్య, వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మలినేని కొండయ్య, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

జేడీఏ తనిఖీలు

సంగం: మండల వ్యవసాయశాఖ కార్యాలయాన్ని జేడీఏ సుధాకర్‌రాజు బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ఈకేవైసీ, ఈ–క్రాప్ నమోదుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. పీఎం కిసాన్ పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఏఓ శ్రీహరి, సిబ్బంది ఉన్నారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

జలదంకి: బీఎల్వోలు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఓటర్ల జాబితాలోని డబుల్ ఎంట్రీలు, దొంగ ఓట్లను తొలగించాలని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి ఆదేశించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో బుధవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ డబుల్ ఎంట్రీలు, దొంగ ఓట్ల తొలగింపు విషయంలో ఏమైనా ఒత్తిళ్లు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీటీ భరత్ పాల్గొన్నారు.

భూమిపూజ

సంగం: మండలంలోని అమరపనాయుడుకండ్రికలోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద నాలుగుకాళ్ల మండపం నిర్మాణానికి మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ తల్లి లగడపాటి రామలక్ష్మమ్మ బుధవారం భూమిపూజ నిర్వహించారు. సొంత నిధులు రూ.3.50 లక్షలతో మండపాన్ని నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్థానికులు బాణా శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి జీవితం ఆదర్శనీయం

- ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి



ఆత్మకూరు: ఆర్డీఓ కార్యాలయంలో ఆంధ్రకేసరికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ కరుణకుమారి

ఆత్మకూరు: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయమని ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి పేర్కొన్నారు. ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రకేసరి చిత్రపటానికి ఆర్డీఓ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఆంధ్రకేసరి దేశస్వాతంత్ర్య కోసం పోరాడడంతో పాటు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుభద్ర, డీటీ సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంవీఐ కార్యాలయంలో..

ఆత్మకూరు రవాణా శాఖ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బీ రాములు ఆధ్వర్యంలో సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రకాశం పంతులు సేవలను స్మరించుకున్నారు.

ఆత్మకూరురూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు తొలుత మద్రాసు హైకోర్టు న్యాయవాదిగా గొప్ప పేరు తెచ్చుకున్నారని బ్రిటీష్ పాలనలో సైమన్ కమిషన్‌ను ఎదిరించి తన గుండెను చూపి కాల్చండి రా అంటూ తిరగబడిన ధైర్యశాలి ఆంధ్రకేసరి అని పేర్కొన్నారు. ఏఓ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సాంకేతిక సహాయకుడు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

• మర్రిపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆనందరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్ ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి జయంతిని నిర్వహించారు.

• కస్తూర్బాగాంధీ విద్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, లైబ్రేరియన్ నారాయణ రావు, ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, తపాలా అధికారి ఖాజా రంతుల్లా, తదితరులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

సంగం: స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రకేసరి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కంటాబత్తిన శ్రీహరిరెడ్డి, గ్రంధి గోపి కృష్ణయ్య, ఉపాధ్యాయులు వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యంగా బ్రిటీష్ వారికి ఎదురొడ్డి నిలిచారని కొనియాడారు. న్యాయవాదిగా, పత్రికా నిర్వాహకుడిగా తన స్వయం కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి విద్యార్థి నడవాలన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి

ఉదయగిరి: మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఓ రేణుక, సీనియర్, జూనియర్ సహాయకులు గోపి ,సమద్, దాసరపల్లి సర్పంచ్ సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, సిబ్బంది ఖాజా, ఇమ్రాన్, మస్తాన్, కార్యదర్శులు నాగూర్‌బీ, చంద్రశేఖర్, చిన్నబాబు,తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్యసమరయోధుడిగా, ఆంధ్ర రాష్ట్ర తొలిముఖ్యమంత్రిగా అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈఓపీఆర్డీ భార్గవి, సీనియర్ అసిస్టెంట్ ఖలీల్‌అహ్మద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుత్తలూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పాటుపడటమే కాకుండా ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా సేవలందించిన విశ్వాస సేవకుడు ప్రకాశం పంతులు అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు నజిముల్లా, మురళీమోహన్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది రామ్మోహన్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు టంగుటూరి

కలిగిరి: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శప్రాయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. కలిగిరిలోని గ్రామ సచివాలయంలో టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపసర్పంచ్ పాలూరి కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు చెంచుకృష్ణారెడ్డి, అశోక్, వీఆర్వో చినరాజ్యం, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అల్లూరు: మండల పరిషత్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి ట్రెయినీ కలెక్టర్ వీ సంజనసింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ శశిరేఖ, ఎంపీడీఓ శ్రీదేవి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మకూరు ఎంవీఐ కార్యాలయంలో..



మర్రిపాడు: కస్తూర్బాగాంధీ విద్యాలయంలో..



ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో..



సంగం గ్రంథాలయంలో..



ఉదయగిరిలో..



దుత్తలూరు ఎంపీడీఓ కార్యాలయంలో..



అల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో..



సీతారామపురం ఎంపీడీఓ కార్యాలయంలో..



కలిగిరి సచివాలయంలో

ప్రతి భారతీయుడు గర్వపడేలా చంద్రయాన్ విజయం

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగించిన చంద్రయాన్–3 చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టడం ప్రతిభారతీయుడికి గర్వకారణమని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రయాన్–3 విజయవంతంపై ఎమ్మెల్యే కార్యాలయం బుధవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దేశ కీర్తిప్రతిష్టలను కొనియాడారు. ప్రపంచంలో చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుమోపిన తొలి దేశంగా మన దేశం కీర్తించబడడం గొప్ప విషయమన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్ మిషన్–3 విజయవంతం కావడం ఎంతో గర్వకారణమని, ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని పేర్కొన్నారు.

విద్యార్థినులకు ఎమ్మెల్యే చేయూత



విద్యార్థినులకు నగదు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: పట్టణంలోని 15వ వార్డులోని గిరిజన కాలనీకి చెందిన ఇద్దరు విద్యార్థినుల చదువుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చేయూత నందించారు. మంగళవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా 15వ వార్డు సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన విద్యార్థినులు వైష్ణవి, విష్ణు చదువు కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించారు. తన వంతు సాయంగా విద్యార్థినులకు రూ.8వేలు నగదు చెక్కును అందజేశారు.

డయల్ యువర్ డీఎంకు మూడు వినతులు

ఆత్మకూరురూరల్: స్థానిక ఆర్టీసీ డిపోలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి మూడు వినతులు అందాయని డీఎం కరీమున్నీసా తెలిపారు. వింజమూరు, మర్రిపాడుతో పాటు ఆత్మకూరు పట్టణ ప్రయాణికులు బస్సులను ఏర్పాటు చేయాలని కోరారని చెప్పారు. ఉన్నతాధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సీఐ కల్పన, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండె చప్పుడు జగనన్న



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: సంక్షేమ పాలనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండె చప్పుడు అయ్యారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 29వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్న జగనన్న నేను విన్నాను..నేను ఉన్నాను అంటూ భరోసానిచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తూ అండగా నిలిచారన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేసి నాడు–నాడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్, డిజిటల్‌లైబ్రరీల నిర్మాణంతో గ్రామాలు, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చి సీఎం వైఎస్ జగన్ విశ్వసనీయతకు మరోపేరుగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, పెనుమల్లి అశోక్, సురే మదన్ మోహన్‌రెడ్డి, వింతా ప్రభాకర్‌రెడ్డి, శారద ఫణీంద్ర, కాటా శ్రీనివాసులురెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, ఈతముక్కల బాలమురళీరెడ్డి, నెల్లూరు వెంకటేశ్వరెడ్డి, షేక్‌షాహుల్ హమీద్, పులి రజనీ, చక్రపాణి, కోట వెంకట్, గుర్రం వెంకటేశ్వర్లు,తిరువీధి ప్రసాద్, షేక్ ఖమర్‌బాబు, షేక్ అబ్దుల్ రహీం , షేక్ నాయబ్‌రసూల్, చేవూరు పద్మ, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

అనుమసముద్రంపేట : మండలంలోని జమ్మవరం సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సాయంత్రం 4 గంటల నుంచి జరిగే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్కానింగ్ విద్యుత్ మీటర్లు అమర్చుకోవాలి

వరికుంటపాడు: మండలంలోని విద్యుత్ వినియోగదారులు కొత్తగా వచ్చిన స్కానింగ్ మీటర్లను పాత వాటి స్థానంలో ఏర్పాటు చేసుకుని సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ ఖుద్దూస్‌బాషా కోరారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జూన్ నుంచి స్కానింగ్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలంలోని ప్రతి వినియోగదారుడు స్కానింగ్ మీటర్ కలిగి ఉండాలన్నారు. నెలాఖరులోగా నూరు శాతం మీటర్లు బిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో రెండు వేల పాత మీటర్లు ఉండగా, ప్రస్తుతం 24 మాత్రమే ఉన్నాయన్నారు. పాత మీటర్ల వినియోగదారులు అందుబాటులో లేకపోవడంతో బిల్లులు నిలిపివేశామన్నారు. కొత్త మీటర్ల కోసం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు



క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స చేస్తున్న 108సిబ్బంది

చేజర్ల(సోమశిల): మోటార్ సైకిల్‌ను కారు ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈఘటన అనంతసాగరం మండలం ఉప్పలపాడు వద్ద హైవేపై బుధవారం చోటు చేసుకుంది. వివరాలు..మంచాలపల్లికి చెందిన అల్లంపాటి పెంచలరెడ్డి, మనోహర్ మోటార్‌సైకిల్‌పై ఉప్పలపాడుకు వెళ్లారు. అక్కడ పెట్రోల్ పట్టించుకునేందుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా మోటార్‌సైకిల్ ఆగిపోయింది. ఈ క్రమంలో కనిగిరి నుంచి తిరుపతి వైపునకు వెళ్తున్న కారు మోటార్‌సైకిల్‌ను ఢీకొనడంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. 108లో క్షతగాత్రులను ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సోమశిల ఎస్సై భోజ్యానాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మర్యాదపూర్వకంగా..


ఆత్మకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్యను సీఎంకు పరిచయం చేశారు.





సీఎం వైఎస్ జగన్‌కు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డితో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఆదిశేషయ్య

ఉదయగిరి అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ హామీ



సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాయలంలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులను సీఎంకు వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా గ్రామాల్లో తిరుగుతున్న తీరు, ప్రజా స్పందన, పార్టీ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలను విన్నవించారు. గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రస్తుతం సచివాలయాల పరిధిలో అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు సరిపోవడం లేదని సీఎం దృష్టికి తెచ్చారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం వైఎస్ జగన్ ఉదయగిరి నియోజకవర్గానికి ప్రత్యేకంగా ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి కోసం మరో రూ.20 లక్షలు అదనంగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సచివాలయానికి రూ.40 లక్షలు మంజూరు చేసే విధంగా కలెక్టర్‌కు ఆదేశాలిస్తామని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బాగా చేస్తున్నారని, ఇదే తరహాలో కొనసాగించాలని సూచించారు. పార్టీ నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి గట్టిగా ప్రయత్నాలు చేయాలని సీఎం తెలిపారు. దీంతో సీఎంకు రాజగోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాగా దుత్తలూరులో జేఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వైఎస్సార్ ధ్యాన మందిరం ఫొటోలను సీఎం వైఎస్ జగన్‌కు రాజగోపాల్‌రెడ్డి చూపించగా ఆసక్తిగా తిలకించారు. ధ్యాన మందిరం నిర్మాణంపై సంతోషం వ్యక్తం చేశారు. తాను ఉదయగిరి పర్యటనకు వచ్చినప్పుడు ధ్యాన మందరాన్ని సందర్శిస్తానని తెలిపారు.

చంద్రయాన్–3 విజయవంతంపై సంబరాలు



ఆత్మకూరులో ఏబీవీపీ నాయకుల సంబరాలు



కావలి కేజీబీవీలో విద్యార్థులకు అవగాహన

ఆత్మకూరు: చంద్రయాన్–3 విజయవంతంపై పట్టణంలోని శివాజీ సెంటర్‌లో ఏబీవీపీ నాయకులు బుధవారం సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. జిల్లా కన్వీనర్ ఎం అశోక్‌రెడ్డి, ఆత్మకూరు బాధ్యులు ప్రవీణ్‌కుమార్, భరత్, వేణు, చౌడయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): చంద్రయాన్–3 విజయవంతంపై మర్రిపాడులో యువకులు సంబరాలు నిర్వహించారు. జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

నవోదయ విద్యాలయంలో..

కృష్ణాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో చంద్రయాన్–3 ల్యాండింగ్ లైవ్‌ను విద్యార్థులు ఆనందంతో వీక్షించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ గౌసియా బేగం ఇస్రో చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు, సాధించిన విజయాలను వివరించారు.

కావలి రూరల్: ముసునూరులోని కేజీబీవీ విద్యాలయంలో చంద్రయాన్–3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రిన్సిపల్ ఎస్ సంధ్యారాణి చంద్రయాన్–3 ప్రయోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



నవోదయ విద్యాలయంలో లైవ్ ప్రదర్శన



మర్రిపాడులో కేక్ కట్ చేస్తున్న యువత

వైభవంగా వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు



గాలిపాళెంలో సీతారాముల కల్యాణోత్సవం

చేజర్ల: మండలంలోని గాలిపాళెంలోని వెంకయ్యస్వామి మందిరంలో ఆరాధనా మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. రెండోరోజైన బుధవారం ఉదయం సుప్రభాతసేవ, మహాగణపతి హోమం, సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం 11 గంటలకు సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించరారు. సాయంత్రం వెంకయ్యస్వామి పల్లకిసేవను నేత్రపర్వంగా జరిపారు. గురువారం ఆరాధన సందర్భంగా లలితా సహస్రనామ, భగవద్గీత పారాయణం, అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

• పుల్లనీళ్లపల్లిలోని వెంకయ్యస్వామి మందిరంలో గురువారం ఆరాధనోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం విశేష పూజలు, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని మహిమలూరు, దేపూరు, ఆరవేడు జంగాలపల్లి, బట్టేపాడు గ్రామాల్లోని భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలను గురువారం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశేష పూజలు, గ్రామోత్సవాలు, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.